భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి


భువనగిరి: అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి: వైకుంఠ ఏకాదశి సందర్భంగా భువనగిరి పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద శ్రీ రాంతడాక్, మురళీకృష్ణ దేవాలయం, కన్యక పరమేశ్వరాలయం, రాంనగర్‌లోని శ్రీరామాలయంలో భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామి వారిని దర్శించుకున్నారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీదేవి భూదేవి విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సత్యం, కోశాధికారి శ్యాంఘటాని, రవీందర్, రవి, రాములు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయంలో నిర్వహించిన పూజల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి, కానుగు శేఖర్, తొర్పునూరి మల్లేష్, చెవగోని మహేష్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని కనుముకుల గ్రామంలో ఉన్న శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి దంపతులు, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, నూకల లింగస్వామి, ఐలయ్య, రంగ మధు, అర్చకులు వంశీకృష్ణమాచార్యులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో భక్తులకు ఉత్తర ద్వారం దర్శనం కల్పించారు.

రామన్నపేట: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం రామన్నపేట శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం, సిరిపురం శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయం, ఇంద్రపాలనగరం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. రామన్నపేటలో మహిళలు గోదాదేవిని పల్లకిలో ఊరేగించి, కుంకుమార్చన పూజలు జరిపించారు. వేడుకల్లో సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఆలయాల చైర్మన్లు లవనం ఉపేందర్, రాపోలు స్వామి, రవికుమార్, గోపిచార్యులు, లెంకల జ్యోతి, జెల్ల వెంకటేశం, సిందం లింగయ్య, ఊట్కూరి నర్సింహ, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, శివరాత్రి రమేష్, గరికె సత్యనారాయణ, పోతరాజు శంకరయ్య, వనం భిక్షపతి, అంజయ్య, మిర్యాల వెంకటయ్య, తాటికొండ సూర్యనారాయణ, బైరబోయిన లక్ష్మన్, కొంపల్లి సుదేష్, దూశర్ల నరేందర్ రావు, లవనం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం బొమ్మలరామారం మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్‌గౌడ్, ఆలయ నిర్వాహకులు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, రంగారామగౌడ్, గుల్లని మహేష్, బుడిద సాయి కుమార్, శెట్టి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో శనివారం ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గోమాతలకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చనలు చేశారు. దాచారంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. కార్యక్రమాల్లో రామలింగేశ్వర, వెంకటేశ్వర స్వామి ఆలయాల కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, సోలిపురం చంద్రారెడ్డి, కమిటీ సభ్యులు పట్వారి అంజయ్య, మర్రి ఆనందం, ఉయ్యాల అంజయ్య, కోమటి మత్స్యగిరి, బయ్యని రాజు, కె.నర్సిరెడ్డి, నర్సింగరావు, దాచారం సర్పంచ్ అండెం రజితారాజిరెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని వావిళ్లపల్లిలోని వేంకటేశ్వర స్వామి, గుజ్జ చెన్నకేశస్వామి దేవాలయంతో పాటు రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

రాజాపేట: మండలంలోని పాముకుంటలో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి, రాజాపేటలోని మఠం దేవాలయంలో, శ్రీరామ కృష్ణ సాయి మందిరంలో, రఘునాథపురంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వైకుంఠ ఏకాదశిని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాలు భక్తులతో కిటకిటలాడాయి.


రాజాపేటలో పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు


రామన్నపేటలో..


సంస్థాన్ నారాయణపురం: వావిళ్లపల్లిలోని వేంకటేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మోత్కూరు: రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న భక్తులు


చౌటుప్పల్: శ్రీబాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు


ఆత్మకూరు(ఎం)లో..

క్లుప్తంగా

లక్ష్మీనరసింహ ఆలయంలో ప్రభుత్వ విప్ పూజలు


ప్రత్యేక పూజలు చేస్తున్న బీర్ల ఐలయ్య

భువనగిరి రూరల్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా భువనగిరి మండలంలోని నమత్‌పల్లి గ్రామంలో ఉన్న శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆయన సతీమణి అనితతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

పీవీకి ఘన నివాళి


పీవీ నర్సింహరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట: మాజీ ప్రధాని పీవీ నర్సింహరావు వర్ధంతి సందర్భంగా శనివారం రామన్నపేటలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, నాయకులు వనం చంద్రశేఖర్, గురుకు శివ, మహ్మద్ జానీ, మోటె క్రాంతి, మహ్మద్ నాజర్, గొలుసుల ప్రసాద్, మేడి శంకర్, రాయిని అంజయ్య, మహ్మద్ జానీ, లెంకల ప్రవీన్, బట్టె క్రిష్ణమూర్తి, మహ్మద్ ఖరీం, లవనం సాయి, అజార్, రిజ్వాన్, ధృవ, నేమనంది నవీన్, అక్కెనపల్లి ఈశ్వర్, చెరుకు అనిల్ పాల్గొన్నారు.

పంటల నమోదు పరిశీలన

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెర్ల, ఆత్మకూరు(ఎం), కప్రాయపల్లిలో పంటల నమోదును ఇన్‌చార్జ్ ఏఓ సుజాత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ఆమె వెంట ఏఈఓలు సరిత, మనీష, సౌమ్య ఉన్నారు.

భగవద్గీత గ్రంథాల పంపిణీ

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకులంలో శనివారం పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవద్గీత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు భగవద్గీత గ్రంథాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాహితీవేత్త బడుగు శ్రీరాములు, ప్రిన్సిపాల్ మణిమాల, ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దంతూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మర్రిపాల అరుణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడిగా గంగదారి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా కొత్త నవీన్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర శ్రీకాంత్, కోశాధికారిగా గంగదారి హరికృష్ణ, కమిటీ సభ్యులుగా లంగారు నిఖిల్, సిద్దగోని యశ్వంత్, బోదాసు సురేశ్ ఎన్నికయ్యారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని రహీంఖాన్‌పేటలో మాజీ ఉప సర్పంచ్ తాల్లపెల్లి నర్సయ్య ఇంట్లో శనివారం శ్రీఅయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు సంతోష్, మహేష్, సాయి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామికి అభిషేకాలు జరిపించారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు తాల్లపెల్లి ప్రవీన్‌గౌడ్, మదన్, సాయి, వెంకన్న, యుగంధర్, మురళి, రాజు, శ్రీమన్ పాల్గొన్నారు.

విద్యార్థిని బడిలో చేర్పించిన సీఆర్‌పీ

గుండాల: జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన దొపాటి రామ్ చరణ్ కుటుంబం గంగాపురం గ్రామానికి వలస వచ్చింది. ఈ సందర్భంగా బడి బయట పిల్లల ఇంటింటి సర్వేలో భాగంగా సీఆర్‌పీ లింగయ్య విద్యార్థిని గుర్తించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. శనివారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతిలో చేర్పించారు. ఆయన వెంట అల్వాల శ్రీకాంత్, శేఖర్, పూజ తదితరులున్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

భువనగిరి: పట్టణంలోని న్యూ డైమెన్షన్ పాఠశాలలో శనివారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సువాలీ ఎస్టేట్ వ్యవస్థాపకుడు పులిమామిడి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని పట్టుదలతో ఇష్టపడి చదవాలని తెలిపారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చందర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, శివాలిరెడ్డి, అఖిలారెడ్డి, దినేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలువ పూర్తికి ప్రణాళికలు రూపొందించాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి


మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: పిలాయిపల్లి కాలువ పూర్తికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలువలో గుర్రపుడెక్కను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దేశ్‌ముఖి-పిలాయిపల్లి రోడ్డు ఇప్పటికీ పూర్తికాకపోడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి పిలాయిపల్లి కాలువకు సంబంధించిన ఇరిగేషన్ డీఈ, ఆర్అండ్‌బీ డీఈలు ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి, తడక వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, గునిగంటి రమేశ్, బండారు ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేను సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. వారిలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి గోదళ్ల నాగభూషణం, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదయ్య, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి ఉన్నారు.

దుస్తుల పంపిణీ

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో క్రైస్తవులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ అమరేందర్, ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ మల్లయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దేవలమ్మ నాగారం గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీఆది మహావిష్ణువు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం దేవాలయ కమిటీ అధ్యక్షుడు వరకాంతం జంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీఆది మహావిష్ణువు దివ్య కల్యాణం వైభవంగా నిర్వహించారు.

ఆటో యూనియన్ గ్రామ కమిటీ ఎన్నిక

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామ ఆటో యూనియన్ (ఐఎన్‌టీయూసీ) నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. జిల్లా యూత్ అధ్యక్ష కార్యదర్శులు తాటిపాముల లింగస్వామిగౌడ్, కిరణ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీలో అధ్యక్షుడిగా గోదుమల శివకుమార్, ఉపాధ్యక్షుడిగా మదూరి రాజేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా తలారి లింగయ్య, సహాయ కార్యదర్శిగా గోదుమల శివప్పను ఎన్నుకున్నారు. సభ్యులుగా నర్ర మల్లేష్, బుడ్డ రమేష్, చాపల నవీన్, నేరేడు లింగస్వామి, బుడ్డ వెంకటేష్, నోముల యాదయ్య, గోదుమల భద్రప్ప, గోదుమల సోమప్ప, మోర వెంకటేష్, మడిగె ఉమ్మయ్యలను ఎన్నుకున్నారు.

విద్యార్థికి అభినందనలు

యాదగిరిగుట్ట: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలో 21, 22, 23వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-17 కబడ్డీ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున ఆడిన యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన గుడాల సిరివల్లి ఉత్తమ ప్రతిభ కనబర్చింది. పట్టణానికి చెందిన శ్రీగౌతమ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, పీఈటీ సురేందర్ విద్యార్థిని అభినందించారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ

వలిగొండ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో క్రైస్తవులకు శనివారం ఎంపీపీ నూతి రమేష్ క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మా, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోద, పసల జ్యోతి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలో క్రైస్తవులకు శనివారం ఎంపీపీ గుత్త ఉమాదేవి క్రిస్మస్ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ప్రజాప్రతినిధులున్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మోత్కూరు: అడ్డగూడూరు మండలంలోని ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేల్‌ను శనివారం మోత్కూరు మండల నాయకులు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. వారిలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ స్వామిరాయుడు, కనకయ్య, బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదనశర్మ, నర్సింహగౌడ్ తదితరులున్నారు.

పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్‌పై సీపీఎం నిరసన


నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్‌ను నిరసిస్తూ శనివారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పి ఉంచుకోవడానికి ప్రతిపక్షాల గంతు నొక్కుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జెల్లెల పెంటయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, బోయిని ఆనంద్, గాదె నరేందర్, నాగటి ఉపేందర్, కల్లూరి నాగేష్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, పిట్టల శ్రీనివాస్, గంటిపాక శివకుమార్, ఎర్ర కాటమయ్య, శానగొండ వెంకటేశ్వర్లు, దోమలపల్లి నర్సింహ, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


ఎంపీటీసీ దంపతులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: ఎన్నారం ఎంపీటీసీ ఏనుగు పుష్పా వెంకట్‌రెడ్డి దంపతులు శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, మదూరి జ్యోతి, నాయకులు పృథ్వీరాజ్, ఎండీ అక్రం పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

రామన్నపేట: రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెంలో శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశంను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. వారిలో మారెపల్లి మల్లారెడ్డి, కూనూరు కృష్ణగౌడ్, గుర్జాల అంజిరెడ్డి, ఎర్ర శేఖర్‌గౌడ్, బోయపల్లి మల్లేశం, గుర్జాల మహేష్‌రెడ్డి, మోటె మారయ్య, వీరమల్ల సత్యనారాయణ, లింగస్వామి, కొండగడప శివ, వీరమల్ల రామలక్ష్మయ్య ఉన్నారు.

కిక్కిరిసిన బస్టాండ్


పాఠశాలలు, కళాశాలలకు క్రిస్మస్ సెలవులు ప్రకటించిన నేపథ్యంలో శనివారం కిటకిటలాడుతున్న భువనగిరి ఆర్టీసీ బస్టాండ్

తల్లిదండ్రులను గౌరవించాలి

చౌటుప్పల్ : తల్లిదండ్రులను గౌరవించాలని ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం తల్లిదండ్రులకు పాద పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పోషణ, ప్రోత్సాహం, తోడ్పాటు ఎంతో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు నిర్వహించిన కళా, నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ ఉజ్జిని మంజుల, ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణబాలకృష్ణ, అయ్యప్ప దేవాలయ మాజీ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.


తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న చిన్నారులు


నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

పాఠశాలల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు


భూదాన్‌పోచంపల్లి: లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శాంటాక్లాజ్, ఏంజెల్స్ వేషధారణలో చిన్నారులు


భువనగిరి రూరల్: దివ్యబాల విద్యాలయంలో..


వలిగొండ గాయత్రీ పాఠశాలలో..

భువనగిరి రూరల్: మండలంలోని అనాజిపురం గ్రామ శివారులోని దివ్యబాల విద్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల వ్యవస్థాపకుడు, చైర్మన్ రేవకాట రాజు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాట చిన్నప్ప, ప్రిన్సిపాల్ హరికృష్ణ, హాస్టల్ ఇన్‌చార్జ్ శారమ్మ, ఉపాధ్యాయులు శౌరీలు, ప్రభాకర్, శ్రీనివాస్, సుందరి, నరేష్, మరియదాస్, కుమార్, మోక్షి, రాము, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి, మల్లికార్జున, చందన పాఠశాలల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమాల్లో మారేపల్లి మల్లారెడ్డి, గుత్తా గోపాల్‌రెడ్డి, గుత్తా కవిత, అవ్వారు రామేశ్వరి, అధ్యాపకులు చందన, రమేష్ పాల్గొన్నారు.

వలిగొండ: మండల కేంద్రంలోని గాయత్రీ పాఠశాల, పవిత్రాత్మ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, భిక్షపతి, మురళీధర్ రెడ్డి, వెంకటేశం, కవిత, రామ, నవీన్, రమేష్, జూసాఫ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్, శాంతినికేతన్ స్కూల్‌లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శాంటాక్లాజ్, మేరిమాత వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు చెరుకు లింగస్వామి, ఎడ్ల తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీఓ 46ను రద్దు చేయొద్దని వినతి


ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థులు

అడ్డగూడూరు: జీఓ 46ను రద్దు చేయొద్దని అడ్డగూడూరు మండలంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులు శనివారం ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో కేవలం నల్లగొండ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల అభ్యర్థులకే ఉద్యోగ అవకాశం దక్కేదని, ఈ జీఓ ద్వారా కొత్త జిల్లాలకు కూడా న్యాయం జరుగుతుందన్నారు. కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్స్ అభ్యర్థుల జాబితాను కొనసాగించి, వారికి మెడికల్ పరీక్షలు నిర్వహించి, ట్రైనింగ్‌కు పంపించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వారిలో నల్లమాద వీరయ్య, దామోదర్, బొమ్మగాని నిరంజన్, సంతోష్, నాగబాబు, రమేష్, సంతీష్, కోటేష్ ఉన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

రామన్నపేట: గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో చోటు చేసుకుంది. చిట్యాలకు చెందిన గుండెబోయిన శ్రీనివాస్ రామన్నపేట నుంచి చిట్యాల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. డిగ్రీ కళాశాల సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో రామన్నపేట ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.